17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామారాజు జిల్లా
ఆదివారం,17 మార్చి 2024





# కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలో రాబోయే పార్లమెంటరీ, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలను సన్నద్ధం చేసేందుకు కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశానుసారం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రహదారిలో కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా త్రీటౌన్ సీఐ ఏ.కే.కే. భగవాన్ మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలో ప్రజలు తమ ఓటు హక్కును శాంతియుతంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వినియోగించేందుకు ఈ కవాతు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ సెంటర్లపై ఎలక్షన్ విధుల కోసం వచ్చిన కేంద్ర బలగాలను, ఏరియాలపై అవగాహన పెంచుతున్నారు. ప్రజలకు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ఈ ప్రదర్శన చేపట్టారు. ప్రజల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపి ధైర్యంగా ఓటు వినియోగించుకునే విధంగా కవాతు నిర్వహించారు.పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా.. ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌ను నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఎవరైనా ధిక్కరించినచో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఎలక్షన్ సమయంలో పలు కేసులకు పాల్పడిన వారిపై నిఘా ఉంచడంజరుగుతుందని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తులు భవిష్యత్తులో ఎటువంటి ప్రభుత్వ ప్రైవేటుఉద్యోగాలకు అర్హులుకారని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐలు, సీఐఎస్ఎఫ్ బలగాలు, ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్సైలు, లా అండ్ ఆర్డర్ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో జగన్ టీం సిద్ధం



- అభ్యర్థులను అధికారికంగా ప్రకటించడంతో వైయస్సార్సీపీలో సంబరాలు
- అభ్యర్థుల ప్రకటనతో జిల్లాలో మారిన రాజకీయ సమీకరణాలు
- పిఠాపురం బరిలో పవన్ ఉండడంతో ఆసక్తిగా మారిన జిల్లా రాజకీయాలు
- ప్రజా సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయంటున్న జగన్ టీం
- జిల్లా వైఎస్ఆర్సిపి పెద్దన్నగా ముద్రగడ వ్యవహరిస్తారంటూ ప్రచారం

**కాకినాడ/పిఠాపురం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాలో జగన్ టీంఎన్నికలకు సిద్ధమయింది. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయలో 25 మంది ఎంపీలను, 175 మంది ఎమ్మెల్యేలనువరుసగా ఒకేసారి ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు చేసుకుంటున్నారు. కాకినాడ జిల్లాలో ఎంపీ అభ్యర్థిగా చలమశెట్టి సునీల్, పార్లమెంట్ పరిధిలోని ఏడునియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ..కాకినాడసిటీనుండి ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ రూరల్‌నుండి కురసాల కన్నబాబు, పిఠాపురం వంగా గీతా విశ్వనాథ్, తుని దాడిశెట్టి రాజా, ప్రత్తిపాడు వరుపుల సుబ్బారావు,జగ్గంపేట తోట నరసింహం, పెద్దాపురం నుండిదవులూరిదొరబాబులను అధికారికంగా ప్రకటించడంతో జిల్లాలో జగన్ టీం సిద్ధమైందంటూ...వైఎస్ఆర్సిపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వీరంతాఎన్నికలప్రణాళికల్లో మునిగిపోయారు. ఎవరికి వారే అంచనాలు వేసుకుంటూ... రానున్న ఎన్నికలకు మేము సిద్ధంగా ఉన్నామంటూ తమ శ్రేణులను సిద్ధం చేసుకుంటున్నారు. కాకినాడ సిటీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డికి జగన్ మళ్ళీ అవకాశం కల్పించారు. కాకినాడ రూరల్‌లో సైతం సిట్టింగ్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకే దక్కింది. పిఠాపురంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబుని కాదని కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ ను పిఠాపురం బరిలో నిలిపారు.తునిస్థానం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే మంత్రిగా ఉన్న తాడిశెట్టి రాజాకి అవకాశం కల్పించారు. పత్తిపాడు నియోజవర్గం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ను పక్కనపెట్టి మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావుకు అవకాశం లభించింది. జగ్గంపేట నుండి సిటింగ్ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబును కాదనిమాజీమంత్రి,సీనియర్‌నాయకుడు తోటనరసింహానికి అవకాశం కల్పించారు. పెద్దాపురం నియోజకవర్గం నుండి అక్కడ వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా పనిచేస్తున్న దవులూరు దొరబాబుకి అవకాశం లభించింది. సిటింగ్ ఎమ్మెల్యేలుగా ఉండి సీట్లు దక్కని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రస్తుతానికి వైఎస్ఆర్సిపిలోనే కొనసాగుతున్నారు. ఎన్నికల సమయానికి మరికొన్ని సమీకరణలు మారే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు విశ్లేషకులు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా...కాకినాడ జిల్లాలో ప్రస్తుతానికి జనసేనకు రెండు సీట్లు ప్రకటించగా, టిడిపి నాలుగు సీట్లను ప్రకటించింది. కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి జనసేన అభ్యర్థిగా పంతం నానాజీ, పిఠాపురం నుండి జనసేన అభ్యర్థిగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పోటీలో ఉన్నట్టు ప్రకటించారు. పొత్తులో భాగంగాతుని నియోజకవర్గము నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సీనియర్‌నాయకులుయనమల రామకృష్ణుడు కుమార్తె యనమల దివ్యను ప్రకటించారు. పత్తిపాడు నియోజకవర్గం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా దివంగతవరుపుల రాజా సతీమణి వరుపుల సత్య ప్రభను అభ్యర్థిగా ప్రకటించారు.జగ్గంపేట నుండి టిడిపి అభ్యర్థిగా జ్యోతులు నెహ్రూ, పెద్దాపురం నుండి టిడిపి అభ్యర్థిగా మాజీ హెూంమంత్రి సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పలను ప్రకటించారు. కాకినాడసిటీస్థానం ప్రకటించాల్సిఉంది. కాకినాడ సిటీ స్థానం జనసేన టిడిపి బిజెపి పొత్తులో భాగంగా బిజెపికి కేటాయిస్తారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఎన్నికల్లో విజయంపై ఎవరికి వారే లెక్కలు వేసుకుంటూ విజయం మాదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే తమ విజయానికి బాటలు వేస్తాయని, ప్రజలంతా వైఎస్ఆర్సీపీ వెంటే ఉన్నారని కాకినాడ జిల్లాలో విజయ అవకాశాలపై జగన్ టీం ఎమ్మెల్యే అభ్యర్థులు ధీమాగా ఉన్నారు. కాపు సామాజికవర్గం అధికంగా ఉన్న కాకినాడ జిల్లాలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి పోటీ చేయనుండడంతో జిల్లా రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తెలుగు భాషకు వన్నెతెచ్చింది రాయల వారే - కురసాల

- ఆంధ్ర భోజ శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహావిష్కరణ చేసిన కురసాల
- కాకినాడ ప్రజల చిరకాల కోరిక ఈ రాయలవారు... బసవ, చిట్నీడి
- విశిష్ట అతిథిగా రూరల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగు భాషకు వన్నెతెచ్చింది, దేశభాషలందు తెలుగు లెస్స అనిప్రపంచానికి చాటి చెప్పిన మహారాజు విజయనగర సామ్రాజ్య అధిపతి శ్రీకృష్ణదేవ రాయలవారేనని రూరల్ అభివృద్ధి కమిటీ చైర్మన్, శ్రీకృష్ణదేవరాయ స్మారక కళావేదిక గౌరవఅధ్యక్షులు కురసాల సత్యనారాయణ కొనియాడారు. స్థానిక సురేష్ నగర్ ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ వద్ద ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహవిష్కరణ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా స్థానిక రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తండ్రి శ్రీకృష్ణదేవరాయ స్మారక వేదికగౌరవఅధ్యక్షులుకురసాల సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర కాపు సద్భావన సంఘం గౌరవ అధ్యక్షులు బసవ ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సేతు మాధవరావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బిందాన సురేష్ లు మాట్లాడుతూ కాకినాడ నగర సుందరీకరణలో భాగంగా ఇక్కడ ప్రాంత వాసుల కోరిక మేరకు రాయలవారి విగ్రహం ఏర్పాటు చేయడం ఒక తలమానికమని అన్నారు.ఎమ్మెల్యే కన్నబాబువారితండ్రి సత్య నారాయణ సహకారంతో ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న చిరంజీవితో ఐదు బిల్డింగ్స్ సెంటర్ వద్ద విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి కాకినాడ జిల్లాకి గుర్తింపుని తీసుకొచ్చారని, నేడు రాయలవారి కాంస్య విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించి కాకినాడ ప్రజల చిరకాల కోరికను తీర్చారని, వారిరువురికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు.అనంతరంసురేష్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు బుజ్జి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభిరామయ్య, జాయింట్ సెక్రెటరీ దామిశెట్టి శ్రీనివాస్, ఆర్.రాజా, కర్నాసుల సత్యనారాయణ, నిరంజన్ నాయుడు,కోనఉమేష్,అడబాల సత్య నారాయణ, కాలనీవాసులు, వైసీపీ నాయకులురవిరాజా, అడ్డాల శ్రీలక్ష్మి, సిటీ సోషల్ మీడియా కన్వీనర్ యాళ్ల వెంకటేష్, సాన శ్రీను, నూకల కొండలరావు, సత్తి చిన్నారి, ముద్రగడ నాయుడు, సిద్ధ శివాజీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి రావడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు



- రాజకీయాల్లోకి రావడం నా ఇష్టం
- సినిమాల్లో హీరో అయితే ఎవరికి గొప్ప... నేను రాజకీయాల్లో హీరోని
- నన్ను ఉద్దేశించి రకరకాల పోస్టులు పెడుతుండడం బాధాకరం
- రాజకీయాల్లోకి రావడానికి కాపులు కారణం కాదు
- సోషల్ మీడియాలో తనపై వస్తున్న విమర్శలపై నిప్పులు చెరిగిన ముద్రగడ పద్మనాభం

**కాకినాడ/కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** రాజకీయాల్లోకి రావడానికి తాను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఘాటుగా స్పందించారు. తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ముద్రగడ పద్మనాభం సోషల్ మీడియాలో తనపై వస్తున్న విమర్శల పట్ల తీవ్రంగా స్పందించారు. "మొలతాడు లేనోడు, లాగు లేనోడు నాకు రాజకీయ పాఠాలు చెబుతున్నారు. అది చాలా తప్పు. నేను మా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల భిక్షతో రాజకీయాల్లోకి వచ్చాను. వారి భిక్షతోనే ఎదిగాను. ఎన్నో ఉద్యమాలు చేశానంటే అది వారి భిక్ష వల్లే" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల్లోకి రావడానికి కాపులు కారణం కాదని పద్మనాభం అన్నారు. రాజకీయాల్లోకి రావడానికి తాను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరంలేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రావడం నా ఇష్టం అంటూ తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. "కాపుల కోసం ఉద్యమాలు చేశాను, దళితుల కోసం ఉద్యమాలు చేశాను. నా వర్గాన్ని, నా మనుషులను కాపాడుకోవడం కోసం ఏదైనా చేస్తాను. అక్కడ కులం కాదు, నా వర్గం ముఖ్యం. నాపై రకరకాల పోస్టులు తెలిసీ తెలియక పెడుతున్నారు. వారు సినిమాల్లో హీరో అవ్వొచ్చు... కానీ నేను రాజకీయాల్లో హీరోని. అంత పెద్ద హీరో కాకపోయినా చిన్న హీరోని. ముద్రగడ ముఖ్యమంత్రి వద్దకు ఎందుకు వెళ్లాడు... మా నాయకుడి వద్దకు ఎందుకు రాలేదు? అని కామెంట్లు పెడుతున్నారు. ముఖ్యమంత్రి కుటుంబానికి ఓ చరిత్ర ఉంది. వాళ్ల నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి... ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేశారు. జగన్ ఎమ్మెల్యేగా, ఎంపీగా చేశారు... ఇప్పుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. మిథున్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, కన్నబాబు వంటి పెద్దలను నా వద్దకు పంపించి నన్ను పార్టీలోకి ఆహ్వానించారు. అందుకు నేను సంతోషంగా అంగీకరించాను. వస్తాను అని చెప్పాను... వెళ్లాను. అయినా గానీ మా నాయకుడి వద్దకు ఎందుకు రావని ప్రశ్నిస్తున్నారు. ఏమిటి ఆయన గొప్ప... ఆయన సినిమా ఫీల్డ్ లో గొప్పవాడు అవ్వొచ్చు... రాజకీయాల్లో నేను గొప్పవాడ్ని" అంటూ ముద్రగడ పద్మనాభం ధ్వజమెత్తారు.

# పిఠాపురంలో వార్ వన్ సైడ్..

- -పిఠాపురం బరిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్
- -వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా వంగా గీతా విశ్వనాథ్
- -పవన్ విజయం తథ్యం...వార్‌వన్ సైడే అంటున్న ప్రజలు







**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో వార్ వన్ సైడే కానుందా... అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. పిఠాపురం నియోజవర్గం నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తానంటూ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. 90 వేలకు పైగాకాపు సామాజిక వర్గం ఓట్లు ఉన్న పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు సునాయాసమే అన్న వాదనలు వినిపిస్తున్నాయి. వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పవన్ పై పోటీకి దిగుతారంటూ ప్రచారం జరిగింది. కానీ ఆప్రచారాన్ని పటాపంచలు చేస్తూ ప్రస్తుతనియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న వంగాగీత విశ్వనాథ్‌ను వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో జనసేన టిడిపి బిజెపి శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. మా అధినేత పవన్ ఢీకొనే సత్తా ఎవరికీ లేదని, పవన్ చరిష్మా, నియోజకవర్గంలో సామాజిక వర్గ బలం, అన్ని సామాజిక వర్గాల్లోనూ పవన్ కళ్యాణ్ కున్న ఇమేజ్ తమ నాయకుడిని విజయ తీరాల వైపు నడిపిస్తాయని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పొత్తులో భాగంగా పిఠాపురం సీటు జనసేనకు వెళ్లడంతో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర సంతృప్తికి లోనయ్యారు.వర్మకుఒకసీటు దక్కకపోవడంతో ఆగ్రహించిన కార్యకర్తలు టిడిపి జెండాలను సైతం తగలబెట్టే పరిస్థితులు నెలకొన్నాయి. ఒకానొక దశలో వర్మ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ ఆయన అనుచరులు ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇచ్చిన ఎమ్మెల్సీ ఆఫర్‌తో వర్మ మెత్తబడ్డారు. పవన్ కళ్యాణ్ గెలుపునకుకృషిచేస్తాననిప్రకటించారు. వర్మమద్దతు ప్రకటించడంతో... తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌కి తిరుగులేదని, పిఠాపురంలో వార్‌వన్ సైడ్ కాబోతుందని జనసేన నాయకులు చెబుతున్నారు. శనివారం పిఠాపురం స్థానిక బంగారమ్మ రావిచెట్టు సెంటర్లో పిఠాపురం నియోజవర్గం ఇంచార్జ్ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో... టిడిపి, జనసేన, బిజెపి నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పిఠాపురంలో వార్‌వన్ సైడ్ అంటూ నినాదాలు చేశారు.



# పిఠాపురంలో నువ్వా..నేనా..సై...

- వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా వంగా గీత, జనసేన అభ్యర్థిగా పవన్ కళ్యాణ్
- చంద్రబాబు హామీతో మెత్తబడ్డ మాజీ ఎమ్మెల్యే వర్మ
- వర్మ సరే.. కేడర్ సహకరిస్తారా...?
- కోవర్ట్ నాయకులతో సతమతమవుతున్న వైఎస్ఆర్సిపి, జనసేన

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వంగా గీతా విశ్వనాథ్‌ని అధికారికంగాప్రకటించడంతో... పిఠాపురంలో వైఎస్ఆర్సిపి జనసేనల మధ్య పోటీ ఖరారయ్యింది. నిన్నటి వరకు స్వతంత్రంగా నిలబడతారంటూ ప్రచారం జరిగిన మాజీఎమ్మెల్యే వర్మ ఎపిసోడ్ చంద్రబాబును కలిసిన తర్వాత కథ సుఖాంతం అయింది. పోటీలో ఉండనని, పవన్ కళ్యాణ్‌కి గెలుపునకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రకటించారు. ఇక మిగిలిన వైఎస్ఆర్సిపి, జనసేన రెండు పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. వంగా గీతా విశ్వనాథ్ ఇప్పటికే పిఠాపురం నియోజవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ... ఎన్నికలకు క్యాడర్‌ను సిద్ధం చేసుకుంటున్నారు.గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఎన్నికలకోడ్‌అమలులోకి వచ్చిన నేపథ్యంలోపిఠాపురంనియోజకవర్గంలోరాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. సరికొత్త సమీకరణలు, సరికొత్త లెక్కలు, విజయం గెలుపు మాది అంటే మాదేనని ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**-వర్మ సరే.. టిడిపి క్యాడర్ సహకరిస్తారా...**

టిడిపి కోసం కష్టపడ్డానని, నియోజకవర్గంలో స్థానికుడనని, మొన్నటి వరకు చెప్పుకొచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పిలుపుతో... కలిసి వచ్చి సహకరిస్తానంటూ ప్రకటించారు. ఇంతవరకు బాగానే ఉన్నా... పవన్ కళ్యాణ్ ప్రకటనతో పిఠాపురంలో టిడిపి అధినేతచంద్రబాబు యువనేత నారాలోకి మరియు ఆ పార్టీ జెండాలు తగలబెట్టిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పూర్తిగా జనసేన వైపుతిరుగుతారాఅన్న సందేహాలు పెట్టమవుతున్నాయి. ఇరు పార్టీల పోటీ ఖరారు నేపథ్యంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య బలాలు, బలహీనతలు ఇప్పుడు చర్చకి వస్తున్నాయి.

**-వంగా గీత బలాలు, బలహీనతలు..**

ఆమె 2009 నుండి 2014 వరకు పిఠాపురం ఎమ్మెల్యే గాను, 2019 నుండి ప్రస్తుత ఎంపీగానుకొనసాగుతూ... పిఠాపురం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికే వైఎస్ఆర్సిపి బూత్ స్థాయి వరకు చాలా బలంగా కనిపిస్తుంది.

నియోజకవర్గంలో ఆమెకున్న పరిచయాలు, ప్రతి ఒక్కరిని పేరు పేరునా నా పలకరించడం ఆమెకు కలిసి వచ్చే అంశాలు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని వంగా గీతా విశ్వనాథ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.అధికార వైఎస్ఆర్సిపికి కోవర్టుల బెడద ఎక్కువగా ఉంది. మొన్నటి వరకు ఎమ్మెల్యే పెండెం దొరబాబు వెంట నడుస్తూ... అనేక అక్రమాలకు పాల్పడిన కోవర్ట్ నాయకులు మరలా వంగా గీత వద్దకు అదే నాయకులు చేరడంతో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-పవన్ కళ్యాణ్ బలాలు, బలహీనతలు..** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ప్రకటించిన నేపథ్యంలో ఆయన విజయంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతుంది. పవన్ కళ్యాణ్ బలాలు బలహీనతలను ఒకసారి పరిశీలిస్తే... సినీ నటుడిగా, జనసేన పార్టీకి అధ్యక్షుడిగా, సినీ చరిష్మా, పిఠాపురం నియోజవర్గంలో బలమైన కాపు సామాజిక వర్గ ఓట్లు కలిసి వచ్చే అంశాలు. పిఠాపురం నియోజవర్గంలో జనసేన పూర్తిస్థాయిలో బూత్ లెవెల్‌లో కొట్టు సాధించి ఉంది అనడంలో సందేహం లేదు. ఒత్తులో భాగంగా ఉన్న టిడిపి క్యాడర్ జనసేన ఎన్నికల ప్రక్రియకు సహకరిస్తారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

పిఠాపురంలోమరోపార్టీఅయిన బిజెపి పరిస్థితి కూడా అంతంత మాత్రమే అని చెప్పవచ్చు. నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న తంగేళ్ల శ్రీనివాస్ నియోజవర్గంలో తనదైన ముద్ర వేయలేకపోయారు. ఇవన్నీ పవన్ కళ్యాణ్‌కునష్టంచేకూర్చేఅంశాలేనన్నఅభిప్రాయాలు ఎక్కమవుతున్నాయి.

**-ఇరు పార్టీలకుకోవర్టుల బెడద...** వైఎస్ఆర్సిపి, జనసేనలకు కోవర్టులు బెడదా ఎక్కువగా కనిపిస్తుంది. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడకు చేరి ఆయన నాయకులను తప్పుదోవ పట్టిస్తూ...పబ్బంగడుపుకునే రాజకీయ గోడ మీద బిల్లులు వైఎస్ఆర్సిపి జనసేనలో ఎక్కువగా చేరడంతో... ఇరుపార్టీల అసలు నాయకులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## పోటీలో నిలిచేది మనమే - గెలిచేది మనమే -నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి నియోజకవర్గం అసెంబ్లీఅభ్యర్థిగా తెలుగు దేశంపార్టీతరపున నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి టికెట్ ఇస్తున్నట్లు మొదటి విడతలోనే టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయము తెలిసినదే. తదుపరి పరిణా మాల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమిగాఏర్పడిపోటీ బరిలోకి దిగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా అనపర్తి అసెంబ్లీ నుండి ఉమ్మడి కూటమి తరపున బిజెపికి కేటాయిస్తారని గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రచారం పై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళన చెంది శనివారం నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు రామవరం వెళ్లారు. అక్కడ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తిలో సమావేశమై నాకు సంఘీభావం తెలియజేసేందుకు నా వద్దకు విచ్చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రచారంపై ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొన్ని పత్రికల్లో తప్ప పార్టీ అధిష్టానం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదని కేవలం ప్రతిపాదన మాత్రమేనని బిజెపికి అనపర్తి సీటు కేటాయించినట్లు జరుగుతున్న ప్రచారంపై స్పష్టత లేదని అన్నారు . టిడిపి క్యాడర్ ను దెబ్బతీయడం కోసమే వైసిపి కొన్ని కుట్రలు , ప్రచారం చేస్తుందని నల్లమిల్లి విమర్శించారు. పోటీలో నిలిచింది మనమే, పోటీలో గెలిచేది కూడా మనమేనని రామకృష్ణారెడ్డి అన్నారు. నా అభ్యర్థిత్వం పై వైసిపి భయపడుతుందని జరుగుతున్న సంఘటనను బట్టి అర్థమవుతుందని రామకృష్ణారెడ్డి అన్నారు.

సూర్య

తూర్పుగోదావరి

ఆదివారం

17 మార్చి 2024

2

## ఎం.ఎం.ఈశ్వరుడు కు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.ఎం.ఈశ్వరుడు సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ న్యూ అనలిటికల్ మెథడ్స్ ఫర్ ద డిటెర్మినేషన్ ఆఫ్ సెలెక్టడ్ డ్రగ్స్ ఇన్ బల్క్ అండ్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది. ఎం.ఎం.ఈశ్వరుడు తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.విజయ్ మరియు కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని వి.వి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా.ఏ.లక్ష్మణరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## గొల్లప్రోలులో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గొల్లప్రోలు ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్ కపుల్స్, వాసవి వనిత క్లబ్, వాసవి ఆర్యవైశ్య సంఘం సభ్యులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని జోన్ చైర్మాన్ దంగేటి రామకృష్ణ ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం వాసవి సంఘం సభ్యులు ఆధ్వర్యంలో పేదలకు స్వీట్లు, పళ్ళు, చాక్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కేసిజిఎఫ్ జాయింట్ ట్రెజరర్ గాంధీ, లచ్చన్ జోన్ చైర్మన్ దంగేటి రామకృష్ణ, వాసవి క్లబ్ కపుల్స్ గొల్లప్రోలు కేదార శెట్టి చలపతిరావు, సెక్రెటరీ ఊర సుబ్బారావు, శ్రీ వాసవి సంఘం గొల్లప్రోలు అధ్యక్షులు దర్శిపూడి సురేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాకినాడ పార్లమెంట్, 7అసెంబ్లీ నియోజకవర్గాలకు మే13వ తేదీన పోలింగ్

**– జూన్ 4వ తేదీన కౌంటింగ్**

**– జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా వెల్లడి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల కమీషన్ శనివారం జారీచేసిన షెడ్యూల్ ప్రకారం 2024 సాధారణ ఎన్నికల 4వ దశలో జిల్లాలోని కాకినాడ పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలియజేశారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ప్రకటించిన సాధారణ ఎన్నికల-2024 షెడ్యూల్ కనుగుణంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం సాధారణ ఎన్నికలు-2024 నాల్గవ దశలో కాకినాడ జిల్లాలోని ఒక పార్లమెంట్, 7 శాసనసభా నియోజకవర్గాలకు ఎన్నికల నిర్వహణకు ఏప్రిల్ 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతాయని, అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహారణకు ఏప్రిల్ 29 ఆఖరు తేదీ అని తెలిపారు. తదుపరి మే 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని, మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ 6వ తేదీతో ముగుస్తుందని తెలియజేశారు. కాకినాడ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను చేపట్టామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 1,637 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ఇందులో 467 అర్బన్ ప్రాంతల్లోను, 1170 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. ఎన్నికల నిర్వహణకు మొత్తం 12,600 మంది



సిబ్బందిని నియమించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జిల్లాలో మొత్తం 16,11,031 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 8,17,393 మంది మహిళలు, 7,93,455 మంది పురుషులు, 183 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని తెలిపారు.

ఓటరు జాబితాలలో చేర్పులు, తొలగింపులు, మార్పులు కొరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నాటికి అందిన 6వేల ధరఖాస్తులను వారం రోజులలో పరిష్కారం పూర్తి చేస్తామని, ఇకపై షెడ్యూల్ ప్రకటన నుండి నామినేషన్ల స్వీకరణ వరకూ కేవలం కొత్తగా నమోదుల కొరకు మాత్రమే తప్ప తొలగింపులు, మార్పుల కొరకు ధరఖాస్తుల స్వీకరణ ఉండదన్నారు. జిల్లాలో జారీ కావలసిన సుమారు 1 లక్షల ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు ప్రింట్ అయి వచ్చాయని వాటిని వచ్చే 15 రోజులలోపు పోస్టు ద్వారా సంబంధిత ఓటర్లుకు బట్వాడా చేయడం జరుగుతుందన్నారు. ఈ విడత ఎన్నికలలో 85 ఏళ్లు పైబడిన సీనియర్ ఓటర్లు, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు వారి ఇంటి వద్దే హోమ్ ఓటింగ్ సదుపాయం ఎన్నికల కమీషన్ కల్పించిందని, వినియోగించుకోదలచిన వారందరికీ రేపటి నుండి ఫారమ్ 12(డి) అందజేస్తామన్నారు. శనివారం నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటలలో అన్ని కార్యాలయాలలోను, 48 గంటలలోపు అన్ని పబ్లిక్ ప్రదేశాలలోను, 72 గంటలలో అనుమతి పొందని ప్రయివేట్ ఆస్తుల మీద రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించడం జరుగుతుందన్నారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్ల ఆధ్వర్యంలోప్రతిమండలంలోను, మున్సిపాలిట లోను మోడల్ కోడ్ అమలు టీములను ఏర్పాటు చేశామని, శనివారం నుండి ఈ టీములు విధులలోకి వచ్చాయన్నారు. ఎన్నికలలో ప్రలోభాలను అరికట్టేందుకు 21 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 21 స్టాటిక్ సర్వేలెన్స్ టీములు, 3 అంతర రాష్ట్ర చెక్ పోస్టులు, 5 అంతర జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసామని, ఎన్నికల కమీషన్ రూపొందించిన ఈఎస్ఎంఎస్ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానమై ఈ వ్యవస్థలు అక్రమాలపై పటిష్టమైన నిఘా ఉంచుతాయన్నారు. దీనితో పాటు పౌరులు కూడా ఎన్నికలకు సంబంధించి తమ దృష్టికి వచ్చిన అక్రమాలపై సి-విజిల్ యాప్ ద్వారా గాని, 1950 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసిగాని ఎన్నికల యంత్రాంగానికి సమాచారం అందించవచ్చున్నన్నారు. జిల్లా స్థాయిలో 0884-2346599, 0884-2346399 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, అదే రీతిలో రిటర్నింగ్ అధికారుల స్థాయిలోకూడా కంట్రోల్‌రూములు పనిచేస్తున్నాయన్నారు.

ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జెఎన్‌వి భాస్కరరావు, డిఆర్ఓ డా.డి.తిప్పేనాయక్,కాకినాడ మున్సిపల్ కమీషనర్ జె.వెంకట రావు,డిఐపిఆర్ఓ డి.నాగార్జున పాల్గొన్నారు.

## వరుపులకు టిక్కెట్టు కేటాయించడంతో సంబరాలు జరుపుకున్న వైకాపా శ్రేణులు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ఇడుపులపాయలో 175 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థిగా వరుపుల సుబ్బారావు పేరును ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు వరుపుల సమక్షంలో స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ గతంలో శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధిని చూసి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న అభిమానంతో ప్రత్తిపాడు నియోజకవర్గం వైకాపా టిక్కెట్లు తనకు కేటాయించారన్నారు. గత రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధి ప్రజా అభిమానాన్ని పొందిన నన్ను తిరిగి అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపిస్తారని పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్య కుమార్, శిడగం రాజేశ్వరరావు, తోటకూర వీరబాబు, దళే కిషోర్, షేక్ దిల్బర్ హుస్సేన్, అడపా పార్థసారథి, వాగు బలరామ్, తదితరు వైకాపా నాయకులు ఉన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కొమరగిరిపట్నం వైశ్య సంఘం, వాసవిక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అల్లవరం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల రాజుపాలెం (దాట్లవారి స్కూల్) నందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలు వేసి ఘన ముగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంచారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ ఏడిద రామలక్ష్మి, వాసవి క్లబ్ ప్రసిడెంట్ మోటమర్రి వెంకన్న బాబు, కార్యదర్శి మోటమర్రి లక్ష్మయ్య, కోశాధికారి కంచర్ల నారాయణరావు, మాజీ జడ్‌పిటిసి మోటమర్రి వెంకటరమణ, క్లబ్ సభ్యులు, వైశ్యసంఘ ప్రసిడెంట్ వుద్దగిరి బాబి, వైస్ ప్రసిడెంట్ మోటమర్రి సుబ్రహ్మణ్యం, నాయకులు మన్యం సూరిబాబు, మోటమర్రి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల ద్వారా పటిష్టమైన నిఘా

**– సిటీ ఆర్వో జె.వెంకటరావు ఆదేశం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల నేపధ్యంలో కాకినాడ ముఖ ద్వారాల వద్ద ఏర్పాటు చేసే చెక్‌పోస్టుల వద్ద పటిష్టవంతమైన నిఘా ఏర్పాటు చేయాలని సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు ఆదేశించారు. ఇందుకు సంబంధించి పోలీస్, రెవెన్యూ, ఎన్నికల సిబ్బందితో కలిసి నిఘా ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను శనివారం సందర్శించారు. ముఖద్వారాలైన ప్రతాప్‌నగర్ వంతెన, ఉప్పలంక జంక్షన్, కుంభాభిషేకం రేవు ప్రాంతాల్లో స్టేటిక్ సర్వేలైన్స్ బృందాల పర్యవేక్షణ చేయాల్సిన అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ఆయా ప్రాంతాలకు వెళ్ళిన ఆర్వో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లు, సౌకర్యాలపై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బయటప్రాంతాల నుంచి సిటీ నియోజకవర్గంలోకి డబ్బు, మద్యం ఎలా నియంత్రించాలనే అంశంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట డిఎస్పీ హనుమంతరావు, నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఈఈ మాధవీ, తహసీల్దార్ దొర, ఏఈ వై.నాగేశ్వరరావు తదితరులు ఆయన వెంట ఉన్నారు.


## ఘనంగా రాఘవేంద్ర స్వామి జయంతి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ రాఘవేంద్రస్వామి గురువుల జన్మదినోత్సవ సందర్భంగా మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. తొలుత గోడారిగుంట జర్నలిస్టు కాలనీలో వేంచేసి ఉన్న రమా సహిత సత్యదేవ మందిరంలో శ్రీ రాఘవేంద్రస్వామి తైలవర్ణ చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వామి మృతిక బృందావనానికి పంచామృతాభిషేకాలు పుష్పాలంకరణ చేశారు. అనంతరం మద్వేష్ మాట్లాడుతూ భక్తుల కోరికలను తీర్చే కల్పవృ క్షంగా అందరూ ఆరాధిస్తున్నారని, శ్రీ రాఘవేంద్రస్వామి ప్రథమ అవతారం ప్రహ్లాదుడిగా ప్రస్తావిస్తూ, విష్ణు భక్తి యొక్క విశిష్టతను చాటి చెప్పిన గొప్ప వ్యక్తిగా వివరించారు. అవతారం యొక్క విశేషాలను వివరించారు. అనంతరం చొల్లంగి ఆంజనేయస్వామి వారికి శనివారం సందర్భంగా అర్చకులు తమలపాకు దండలతో అలంకరించారు.

## గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించిన వాడపల్లి





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** చందన స్వరూపుడు, కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం శనివారం వేలాదిమంది భక్తులతో కిటకిటలాడింది. ఉదయం సుప్రభాత సేవ నుండి రాత్రి పవళింపు సేవ వరకు దర్శనాలు కొనసాగాయి. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. నీరాజనం, మంత్రపుష్పం, బాల భోగం, నివేదన తదితర కార్యక్రమాలను అర్చక బృందం రమణీయంగా జరిపించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. దర్శనాలు, ప్రసాదాలు అమ్మకాల టిక్కెట్ల అమ్మకాల ద్వారా రూ.35 లక్షల ఆదాయం సమకూరింది. వచ్చిన భక్తులకు ప్రసాదవితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్సై శ్రీనివాస్, కమిటీ సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు







**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం సాయంత్రం అలూమ్ని ఆడిటోరియం నందు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్‌ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్(అకడమిక్స్) ప్రొ.యు.వి.రత్నకుమారి, యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ& ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్‌లు వేదికనలంకరించారు. యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్)ప్రొ.కె.మీరా సాహెబ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు యుసిఇకె కళాశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వ విద్యార్థులను మార్గదర్శకంగా తీసుకుని కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేయాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా పాఠ్యాంశాల అభ్యసనకే కాకుండా ప్రయోగ పద్ధతిలో అభ్యసించేందుకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఎటువంటి సందేహాలు ఉన్నా సీనియర్ విద్యార్థులు, అధ్యాపకుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. రెక్టార్ ప్రొ.కె.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ వినూత్న ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే కష్టపడి చదివి మెరుగైన ఉపాధి అవకాశాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్‌లను అందజేశారు. యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ & ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ కార్యక్రమానికి వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి



రంపచోడవరం,మేజర్‌న్యూస్:రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించే కాలం సన్నద్ధమైందని రంపచోడవరం నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిని మిరియాల శిరీష దేవి అన్నారు. రంపచోడవరంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏజెన్సీలో అంతకుడు అనంతబాబు అరాచకాలకు చెక్కు పెట్టేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఎన్నికల కోడ్ సమీపించిన వేళ నరకాసుర వధలా దీపావళి పండగ ఏ విధంగా అయితే చేసుకున్నారో అదే విధంగా ఈరోజు రాష్ట్రంలో ప్రజలు టపాసులు కాల్చుకుంటున్నారని రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి తెలుగుదేశం జెండా ఎగరవేస్తున్నామని అలాగే రంపచోడవరంలో ప్రతి ఒక్కరినే కలుపుకుంటూ వెళుతూ ఈసారి కచ్చితంగా రంపచోడవరంలో జెండా ఎగరవేస్తామని ఆమె పత్రికా ముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో గంగవరం దేవీపట్నం పార్టీ ప్రెసిడెంట్లు పాము అర్జునుడు, మరిశెట్లు వెంకటేశ్వరరావు (బుజ్జి), రంపచోడవరం దేవీపట్నం గంగవరం ప్రధాన కార్యదర్శిలు అనంత మోహన్, మట్ట మెహర్ బాబాగౌడ్, డి భాను ప్రకాష్, రంపచోడవరం మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ అడబాలు బాపిరాజు, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, దాకారపు సత్యనారాయణ తాతారావు, కేశవరపు చంద్రకుమార్ (పండు), రంపచోడవరం తెలుగు యువత అధ్యక్షులు సిద్ధ వెంకన్న దొర, బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డేటి వీరబాబు, అయినాల పెదకాపు, గల్లా సత్తిబాబు, జనసేన మండల అధ్యక్షులుపాపోలు శ్రీనివాస్, లీగల్ సెల్ కాకి స్వామి, బిజెపి మంగరౌతూ వీరబాబునాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిలువ చేసిన వేట మాంసం విక్రయాలపై అధికారుల అజమాయిషి ఏది..?

**– జాడే లేని ప్రభుత్వ అధికారుల ధ్రువీకరణ**

**పెరవలి, మేజర్ న్యూస్ :** మార్కెట్లో విక్రయించే మేక గొర్రె వేట మాంసం పై ఆరోగ్య శాఖ అధికారులు వైద్యపరీక్షలు నిర్వహించాలని పెరవలిమండలంలోని ప్రజలు కోరుతున్నారు. గతంలో మార్కెట్లో విక్రయించే గొర్రెలు గానీ మేకలు గాని సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్లు సర్టిఫై చేసిన తర్వాతే వాటిని వధించి విక్రయాలు జరిపేవారు. కానీ గత కొన్ని నెలలు గా ఈ పద్ధతికి స్వస్తి చెప్పడంతో మార్కెట్లో ఆరోగ్యంగా లేని మేకలు గొర్రెలను వధించి ఆ మాంస విక్రయాలు చేస్తున్నట్లు పలువురు కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. గత పరిస్థితులను ఒకసారి నెమరు వేసుకుంటే మేకలను కానీ గొర్రెలను కానీ వధించే ముందు వెటర్నరీ హాస్పిటల్ కి తీసుకుని వెళ్లి ప్రభుత్వ వెటర్నరీ వైద్యులు వాటికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ట్యాగ్గులు వేసే వారు అని దాని ప్రకారం వాటిని వధించిన పెద్దప మాంసం విక్రయించే ముందు మరల పశు వైద్యశాలకు తీసుకువెళ్లి వారు ముందుగా వేసిన ట్యాగ్లను పరిశీలించి ఈ మాంసం విక్రయాలు విక్రయించవచ్చు అని స్టాంపు కూడా వేసేవారు వెటర్నరీ ఆసుపత్రి వైద్యులు అందుబాటులో లేనప్పుడు ఈ అధికారాలు గ్రామపంచాయతీ వారు నిర్వహించేవారు అని కూడా చెబుతున్నారు. గతంలోనే ఈ విధంగా నిర్వహణ జరిగినప్పుడు ఆరోగ్యకరమైన మాంసం ప్రజలకు అందుబాటులో ఉండేవి అయితే రాను రాను ఈ విధానాలకు అధికారులు స్వస్తి పలకడంతో అనారోగ్యకరమైన జివాలను కోయడం అలాగే అమ్మకం మాంసాలను ఫ్రిజ్లో నిలువ చేసి మరుసటి రోజు అమ్మటం ఇలా రకరకాలుగా నిలవ మాంసాలు అమ్మటం వినియోగదారులకు వాటిపై పూర్తిగా అవగాహన లేక పోవడంతో ఆ నిల్వ మాంసాలని కొనుగోలు చేస్తున్నారు అవి తిన్నవారు అనారోగ్యాలు బారిన పడుతున్నట్లు కూడా పలు సందర్భాల్లో వెల్లడవుతున్నాయి. ఫ్రిజ్లో నిలువ ఉంచిన మాంసం తక్కువ రేటుకు రావడంతో కొన్ని హెూటల్స్ వారు నిల్వ చేసిన మాంసాన్ని కొనుగోలు చేసి మసాలాలు దట్టించి వాసన రాకుండా చేసి తమ హెూటల్స్‌లో అమ్మటం వల్ల వాటిని తిన్న ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో దీనిపై ప్రభుత్వ వెటర్నరీ అధికారులు మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్లు దీనిపై స్పందించి ఆ విక్రయాలు చేసే మేకలు గొర్రెలను ముందుగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించే విధంగా నిలవ మాంసం అమ్మకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంలో అధికారులనే నిందించడం కాకుండా కొనుగోలుదారులు కూడా తగు జాగ్రత్తలు తీసుకుని కొనుగోలు చేసినట్లయితే నిల్వ మాంసం బారిన పడకుండా రోగాల బారిన పడకుండా ఉండవచ్చు అని మనం కూడా ఆలోచించదగ్గ విషయం.

## శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు, మరియు దేవస్థాన ఛైర్మన్ కర్రి జగదీశ్వరరావులు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,70,530/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.38,309/-లు, కేశఖండన ద్వారా రూ.6,920/-, తులాభారం ద్వారా రూ.350/- వెరశి రూ.3,16,109/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహెూర ప్రసాదం పంపిణీ చేశారు. స్వామి వారిని పుష్పాలతో అలంకరించడం జరిగింది. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఆదర్శ ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు చేయాలి - ఎంపిడిఓ



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** స్తానికఎంపిడికార్యాలయంలో శనివారం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ అధ్యక్షతన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయడంపై పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు,మహిళా పోలీస్‌లు, డిజిటల్‌అసిస్టెంట్స్‌కుశిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ 16వ తేదీ మధ్యాహ్నం 3 గం. నుండి ఎంసిసి అమలులోకి వస్తుందని అప్పటినుండి అందరు ఉద్యోగులు ఎన్నికల సంఘం, జిల్లాకలెక్టర్ అధీనంలో పనిచేస్తారని, గ్రామాల్లో, కార్యాలయాల్లో,పబ్లిక్ స్థలాలలో ఎంసిసి నియమాలకు విరుద్ధంగా గల అన్ని బ్యానర్‌లు,హెూర్డింగ్స్ వంటివి తొలగించాలని పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓ లను ఆదేశించారు. తహశీల్దార్ సునీల్ కుమార్ మాట్లడుతూ ఎంసిసి అమలులో అందరు చిత్తశుద్ధితో పనిచేయాలని, తొలగించిన ప్రదేశాల ఫొటోస్ గ్రూప్‌లో పోస్ట్ చేయాలన్నారు. ఎస్ఐ హరీష్ కుమార్ మాట్లాడుతూ ఎంసిసి అమలులోపోలీస్‌శాఖ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, తహశీల్దార్ సునీల్ కుమార్, ఎస్ఐ హరీష్ కుమార్, సిహెచ్‌సి వైద్యులు డా.మౌనిక, ఎంఈఓ కిరణ్ బాబు, హౌసింగ్ ఈఈమూర్తి, ఏఓలక్ష్మణరావు,పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు,సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ - ఎంపిడిఓ



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** 2024 లోక్ సభ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు వివిధ శాసనసభల ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల ఆదర్శ ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలు లోకి వచ్చిందని, తిరిగి కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన అనంతరం కోడ్ ఉప సంహరించినట్లు అధికారిక ప్రకటన జారీచేసే వరకు కోడ్ అమలులో ఉంటుందని ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ తెలిపారు. ఈ కోడ్ అమలులో భాగంగా శనివారం మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓ లు, సచివాలయం సిబ్బంది, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయుట, బ్యానర్స్ తొలగించుట మొదలగు కార్యక్రమాలు మొదలు పెట్టారు. ఇవన్నీ పూర్తిగా తొలగించే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్య క్రమాన్ని ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ అల్లవరం సెంటర్‌లో శనివారం సాయంత్రం స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శి రాజ్ మోహన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పాటించాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** అధికారులంతా ఎన్నికల నియమావళి పాటించాలని ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండలపరిషత్ కార్యాలయములో అందరు పంచాయితీ కార్యదర్శులు గ్రేడ్-5 కార్యదర్శులతో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఎన్నికల కోడ్ విడుదల చేసిన సందర్భంగా వెంటనే ప్రభుత్వ కార్యాలయములో, ప్రభుత్వ స్థలములో రాజకీయ నాయకుల ఫోటోలు కాని ఫ్లెక్సీలు గాని ఉండకూడదని, గ్రామాలలో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలని, ఎన్నికల కమీషన్ విడుదల చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పకుండా పాటించాలని అందరు పంచాయితీ కార్యదర్శులకు తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఇమ్మానియేలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రం అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని అంబాజీపేట శాఖా గ్రంధాలయంలో గ్రంథ పాలకులు జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు యొక్క గొప్పదనం, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు వైసీపీలో కొరవడిన ఐక్యత

### -ఎవరికి వారే యమునా తీరు...



**రౌతులపూడి, మేజర్‌న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక విశిష్టత స్థానం ఉంది. ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించిన నాయకులు ఎవరికి వారే తామ ఆధిపత్యాన్ని చూపిస్తూ ప్రజాభిమానాన్ని పొందారు. ప్రస్తుతం 2024 జరగబోవు ఎన్నికలలో ప్రత్తిపాడు వైఎస్ఆర్సిపి పార్టీలో ఐక్యత కొరవడిందని వర్గ ఆరోపణలుతో బహిర్గతమవుతున్నాయి. ఇన్చార్జి వరుపుల గ్రామాల్లో వర్గ బేధాల నాయకులతో చర్చించి ఐక్యత పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు అంటున్నారు. లేనిపక్షంలో వైఎస్ఆర్సిపి క్లిష్ట పరిస్థితులు కోవాల్సిందేనని కార్యకర్తలు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలు జగన్మోహన్ రెడ్డి ప్రజాభివృద్ధి పథకాలు వైఎస్ఆర్సిపి విజయానికి నాంది. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరల సీఎం కావాలని దృక్పథంతో గెలుపు గుర్రాలను నియోజకవర్గాల ఇన్చార్జిలుగా నియమించడం జరిగింది. ఈ క్రమంలోనే ప్రత్తిపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావుకు అవకాశం వచ్చింది. అయితే మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మంచితనాన్ని ఆసరాగా తీసుకొని ఎవరికి వారే యమునా తీరుగా ఎవరిస్తున్నారని తెలుస్తోంది. పార్టీ కార్యకర్తలను ఏకతాటిపై తీసుకురాలేకపోతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. పార్టీ ఆదేశించినట్లుగ్రా మాల్లోప్రచారంచేసుకు ంటూ ముందుకు సాగుతున్నా రు. గ్రామాలలో గ్రౌండ్ లెవెలలో పార్టీ సభ్యులు మధ్య ఐక్యత లోపంతో టీడీపీ గూటికి చేరిపోతున్నారు. త్వరలో పి.సోమవారం,రౌతులపూడి,మెరక, పల్లపు, చామవారం,శృంగవరగ్రామంలో భారీగా టిడిపి గూటికి చేరే అవకాశాలుఉన్నాయని తెలుస్తోంది .జంపింగ్‌దా రులను గుర్తిస్తున్నారే తప్ప, కష్టపడే నాయకులను గుర్తించ లేదని సొంత పార్టీ నాయకులే కొందరు వాపోతున్నారు. మరికొన్ని గ్రామాల్లో చాప కింద నీరులా టిడిపి క్యాడర్ బలంగాతయారు చేసుకుంటున్నారు. గ్రామాల్లో వైఎస్ఆర్సిపి క్యాడర్‌కుమ్ములాటమధ్య వైఎస్ఆర్సిపి అభిమానులు,ఓటర్లు దూరం అవుతున్నారు. కొన్ని గ్రామాల్లో నాయకులు వరుపుల సుబ్బారావు వచ్చినపుడు చుట్టూ భజన కొడుతూ దర్శనమిచ్చి వచ్చామా వెళ్ళామా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మరికొన్ని గ్రామాలలో నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు,యానిమేటర్లు, వాలంటీర్లపై ఆధారపడి పబ్బం గడుపుతున్నారు. నాయకత్వం వహిస్తున్నామంటున్నా నాయకులు గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై అవగాహన పరిచి ఓటర్లను ఆకర్షించలేని పరిస్థితి వారిది. ఎలక్షన్ ముందు ఇచ్చే ప్యాకేజీల కొరకే పోటీపడుతున్నారే తప్ప వలసలను అరికట్టి వైయస్సార్ పార్టీ క్యాడర్ ను పెంచలేకపోతున్నారు. జనం లేకున్నా ఖద్దరు చొక్కాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల ప్రజా నాయకులే విమర్శిస్తున్నారు. మరికొన్ని గ్రామాలలో అన్నా తమ్ముడు వై ఎస్ ఆర్ సి పి మరియు టిడిపి ఆట గ్రౌండ్ లెవెల్ లో గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయక మౌనం వహిస్తున్నారు. ఉదాహరణకు పల్లపు సోమవారంలో వీధికి ఒక్క నాయకుడు. ఎవ్వరికి వారే పెత్తందారులు. కాలనీలో కేడర్ ను పెంచలేని స్థితి వారిది. వైఎస్ఆర్సిపి పార్టీ టిడిపి ఓటర్లను తమువైపు తిప్పుకోవడంలో విఫలం అయిందని రాజకీయ మేధావులు విశ్లేషణ. మరోవైపు సొంత పార్టీ నియోజకవర్గ ప్రతినిధి వరుపుల ఓటమే దిశగాపావులు కదుపుతున్నారని తెలుస్తోంది. గ్రామాల్లో తమ కార్యకర్తలు కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు వాలంటీర్లు యానిమేటర్స్ కు ఆ నాయకులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే కొంతమంది అధికార పార్టీ బలం భయం భక్తులతో చాప కింద నీరులా ఓటమికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు గత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమానికి కొంతమంది యానిమేటరులు స్థానిక ప్రతినిధి మాట విని ఒక మహిళను కూడా తీసుకురాకపోవడంపై సభ అనంతరం చర్చనీయాంసమయింది. పరిశీలిస్తే వరుపుల ముఖ్యఅతిథిగా వహించిన సమావేశం విజయవంతం కాకూడదని ప్రయత్నం. ఇటువంటి పరిస్థితులను బట్టి చూస్తే వరుపుల వెనక ఓటమికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయానేది సత్యం. గ్రామ వార్డు స్థాయి నుండి మెలక్కువగా ఉండవలసిన అవసరంఉంది.

గ్రామలలో,శాఖలలో వ్యతిరేకులు,అసత్య ప్రచారాలు బాధ్యత రహిత విధులు నిర్వహిస్తున్నారో వరుపుల అండ్కో టీమ్ సరి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పార్టీలో వర్గ బేధాలు మధ్య ఐక్యత లోపం,మరోవైపు నియోజవర్గ ప్రతినిధి వరుపులను ఓడించడమే ధ్యేయంగా ప్రయత్నం,మరో వైపు టిడిపి పార్టీ క్యాడర్ కంచుకోటగా ఎదురై సవాల్ విసురుతున్నాయి. గ్రామాల్లో నాయకులు మధ్య సంధి కుదిర్చి పార్టీని మరింత విజయం దిశగా తీసుకెళ్లాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అభిమానులు హెచ్చరిస్తున్నారు. ఓటర్లు తెలివైన వారని,జరగబోవు ఎన్నికలుఆశామాషి కాదని అంచనాలు వేయలేమని రాజకీయ సీనియర్ నాయకులు విశ్లేషిస్తున్నారు.

## నిత్య శ్రామికులు..విద్యుత్ ఉద్యోగులు..



వి.ఆర్.పురం, మేజర్‌న్యూస్ : నిత్య శ్రామికులు మన విద్యుత్ ఉద్యోగులు, రాత్రైనా,పగలైన, ఎండయినా, వానైనా, కరెంట్ లేదంటే డ్యూటీ చేయాల్సిం దే!ప్రాణాలు పన్నంగాపెట్టి, డ్యూటీ చేసినా జీతాలు అంతంతమా త్రంగానే ఉన్నాయి. అసలు నిజమైన కష్టం విద్యుత్ ఉద్యోగుల్లో కనిపిస్తుంది. వాళ్ళు కష్టపడి పనిచేయడం వలన ఉపయోగం ,ప్రతీఒక్కరూ పొందుతారు. వారికష్టానికి ప్రతీ ఒక్కరూ కాంగ్రాద్యుష్ చేప్పాల్సిందే.

## నేషనల్ లోక్ అదాలత్‌లో 75 కేసులు పరిష్కారం

### -12 అదనపు జిల్లా జడ్జి ఏ.వాసంతి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పెండింగ్ కేసులు పరిష్కారానికి నివేదిక లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి అన్నారు. పిఠాపురం కోర్టు ఆవరణలో శనివారం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ నందు 75 కేసులు పరిష్కారమయ్యాయి. అధికంగా ఎం వి ఓ పి కేసులు పరిష్కారమైనట్లు న్యాయమూర్తి ఏ వాసంతి తెలిపారు. కోర్టుల ఆవరణలో రెండు బెంచీలు నిర్వహించగా జిల్లా అదనపు జడ్జి ఏ వాసంతి, మెజిస్ట్రేట్ ఎం సాయి సుభాష్ ఆధ్వర్యంలో కేసులు పరిష్కారం అవ్వగా బార్ కౌన్సిల్ అధ్యక్షులు మేరుగా రాజారావు కే భాస్కర్ రావు ఎస్ఎం ఆలీ, కొసిరెడ్డి పేర్రాజు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. న్యూ ఇండియా ఇన్సూరెన్స్ అధికారులు కక్షిదారులకు క్లైమ్ చెక్కు అందజేశారు.

## వైసీపీ పార్టీకి మాజీ ఎంపీపీ పి.ఎస్. రాజు రాజీనామా



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పి.ఎస్. రాజు శనివారం వైయస్ఆర్‌సిపి కి, ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం చైర్ పర్సన్ పదవికి రాజీనామా ప్రకటించారు. ఈయన గతంలో సొసైటి అధ్యక్షునిగా, మండల పరిషత్ అధ్యక్షునిగా పనిచేశారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల విధానాలపై విసుగుచెంది రాజీనామా చేశారు. భవిష్యత్ కార్యాచరణపై ఆయన తన ముఖ్య అనుచరులతో సంప్రదించి నిర్ణయం ప్రకటించనున్నారు. ఇప్పటికే క్షత్రియ సామాజికవర్గంకు చెందిన ర్యాలికి చెందిన దివంగత పేరి చర్ల నరసింహారాజు మనవడు మాజీ సర్పంచ్ పీ.పల్లంరాజు వర్మ ఆధ్వర్యంలో వందలాది మంది క్షత్రియులు దేశం తీర్థం పుచ్చుకున్నారు.

### మంత్రి వేణుని సత్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో జిల్లా అదనపు కోర్టు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, సినిమా ఆటోగ్రఫీ, ఐ అండ్ పి.ఆర్ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను శనివారం రాజమండ్రిలోని ఆయన స్వగృహం నందు రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు మంత్రి వేణుని కలిసి ఘనంగా సత్కరించారు. ఇచ్చిన మాట నెరవేర్చినందుకు మంత్రి వేణుకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, కోశాధికారి జె.ఎస్.ఎస్. చక్రవర్తి, మహిళా ప్రతినిధి కె.వి.సత్యవాణి, జూనియర్ ప్రతినిధి పిల్లా పృధ్వి రామయ్య, మాజీ ఏజీపీలు, సీనియర్ న్యాయవాదులు వాకలపూడి జయశంకర్, కె.వి.వి. సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు సాలగ్రామ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, పంపన పద్మాకర్, జూనియర్ న్యాయవాదులు ఇంద్రగంటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు అండగా సొసైటీలు, రైతు భరోసా కేంద్రాలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** సొసైటీలు, రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నాయని సొసైటీ చైర్మన్ దొమ్మేటి సత్యమోహన్ అన్నారు. సి.ఈ.ఓ. కుంపట్ల అయ్యప్ప నాయుడు అధ్యక్షతన మహాజనసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సేవలు అందించేందుకు సొసైటీలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు జరిగాయని, రైతులు వాటిద్వారా సేవలను పొందాలని అన్నారు. కాలమాన మార్పులు రావడంతో రైతులు వాటికి అనుగుణంగాపంటలువేసేందుకు ముందుకు రావాలన్నారు. సొసైటీలో డిపాజిట్‌లు, బంగారంపై ఋణాలు, వ్యవసాయ పంట ఋణాలు కల్పిస్తుందని అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాలని, పంటలకు సరైన ధరలు లేకపోవడంతో రైతు నష్టాలలో ఊగిసలాడుతున్నాడని పలువురు రైతులు అన్నారు. అనంతరం సిఈఓ అయ్యప్పనాయుడు సొసైటీ లో 1,185 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. సభ్యులు అందరూ సంఘం అందించే సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సొసైటీ రూ.5,50,351లు వ్యాపారం లాభం వచ్చిందని తెలిపారు. సంఘంలో ఉన్న రైతులు వద్ద నుండి వసూలు చేసిన షేరుధనం సొసైటి ద్వారా ఏవిధంగా ఉపయోగిస్తున్నారని రైతులు కోరారు. దీనిపై సిఈవో కమిటి సమావేశంలో చర్చించి తెలుపుతామన్నారు.

ఈ కార్యక్రమంలో రైతులు పత్తి దత్తుడు, శీలం మోహనరావు, వాసంశెట్టి శ్రీను, మట్టపర్తి పండు, పేరాబత్తులు సాయికృష్ణ, దొమ్మేటి రాంబాబు,క్రాపనాగభూషణం,నక్కా భాస్కర రావు, ఏడిద నాగబాబు, చప్పిడి రామకృష్ణ,నక్కా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

### - ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు - ఆర్వో సీతారామారావు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగినట్లు పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు తెలిపారు. శనివారం ఆయన ఆర్డీఓ కార్యాలయ ఛాంబర్‌లో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున, నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ప్రభుత్వ కార్యాలయాలలో ఎటువంటి రాజకీయ నాయకుల చిత్రపటాలు, ఫోటోలు ఉండకూడదని, ఒక్క గాంధీజీ, డా.బి.ఆర్.అంబేద్కర్ ఫోటోలు మాత్రమే ఉండాలని, అలాగే నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో రాజకీయ నాయకులు ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టకూడదని, ప్రైవేటు స్థలాలలో అయితే అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని, నియోజకవర్గ స్థాయిలో ఎంసిసి కోడ్ అమలులో ఉన్నందున బహిరంగ సభలు, ర్యాలీలు, ముందస్తుగా పోలీసు అనుమతి లేకుండా నిర్వహించరాదని ఆయన సూచించారు. ఉద్యోగస్థులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో దీనికి సంబంధించి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. హెూమ్ ఓటింగ్ 85 సం.లు పైబడిన వృద్ధులకు, 40శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రజలు ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా ఓటు యొక్క విలువను తెలుపుతూ బుర్రకథ, స్వీప్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ఎస్.ఎస్.టి. టీమ్స్ 24 గంటలు పనిచేస్తాయని, వి.ఎస్.టి, వివి టీమ్స్ కూడా నియోజకవర్గంలో నిరంతరం పనిచేస్తాయని, ఈ దఫా ఎన్నికలలో 95శాతం ఓటింగ్ పెరిగే విధంగా ప్రజలలో అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ (నెంబరు 08852 241254) ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెంబరు 24 గంటలు పనిచేస్తుందని, ఈ నెంబరుకు ఎన్నికలకు సంబంధించి ఏ విషయమైనా సంప్రదించవలసినదిగా ఆయన తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో కోటి పన్నెండు లక్షల పరిహారం అందుకున్న యార్లగడ్డ బృందదేవి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శనివారము తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానానికి సంబంధించిన ఒక రోడ్డు ప్రమాదం కేసులో రూ.1,12,00,000/- పరిహారం పొందిన బాధితురాలు ఆమె స్పందనను తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో భర్త మరణించడంతో "తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానం మరియు మోటారు వాహన ప్రమాదాల దావా న్యాయస్థానము" నందు భార్య, ఆమె కుమార్తెలు మరియు ఆమె అత్తగారు 2021 సంవత్సరంలో కేసు వేసినట్లు యార్లగడ్డ బృంద దేవి (భార్య) చెప్పారు. అయితే తమ కేసుని రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ద్వారా అవకాశం దొరికిందన్నారు. గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత 16 మార్చి 2024 న రాజమహేంద్రవరంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ నందు రూ.1,12,00,000/- పరిహారం అందజేసినట్లు వివరించారు. భర్తను కోల్పోయిన ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు చేయూతగా ఇది ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తపరిచారు. ఆమె సమస్యకు సత్వర న్యాయం అందజేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారికి, కేసుకు పరిష్కారం చూపిన ఆమె న్యాయవాదులు ఎస్.జి.శంకర్, కె.నరసింహ రావు లకు, భీమా సంస్థ న్యాయవాది దునే శ్రీనివాస రావు, చోళ మండలం భీమా సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## చిలకలూరిపేట ప్రజా గళం సభకు 260 కార్లతో తరలివెళ్తున్నాం

### -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

### -రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం.. రండి.. తరలి రండి..



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం, బొప్పుడిలోని ప్రసన్నాంజనేయ స్వామి గుడి వద్ద మార్చి 17, ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు జరుగుతున్న 'ప్రజాగళం' చారిత్రాత్మక భారీ బహిరంగ సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం మండలాల నుంచి 260 కార్లతో జగ్గంపేట టిడిపి కార్యాలయం నుండి ఉదయం ఏడు గంటలకు బయలుదేరి వెళు తున్నామని జ్యోతుల నెహ్రూ అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రాన్నిపునర్నిర్మించుకోవడానికి లక్షలాదిగా తరలి రావాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ, విజినరీ నాయకుడు చంద్రబాబు, పోరాటయోధుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జరిగే ఈ ప్రజా గళం సభ నుండి ఎన్నికల శంఖారావం పూరించడం జరుగుతుందని రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఇంటికి పంపించవలసిన సమయం ఆసన్నమైనదని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, తమటం వీరభద్రరావు, కమ్మిల వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు వేగి భద్రం, మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘననివాళి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో భాగముగా రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ అధికారి వారి కార్యాలయములో రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్., అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించియున్నారు. ఈ సందర్భముగా కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మద్రాసు రాష్ట్రం నుండి ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952, డిసెంబర్ 15 వ తేదీన మరణించారని ఆయన దీక్ష ఫలితముగా అక్టోబర్ 1, 1953 వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగా, 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్ గా మారింది అని తెలిపియున్నారు. భారతదేశంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి అతని అకాల మరణం ఒక ముఖ్య కారణమని నిరూపించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, శివ శంఖర్ మరియు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షకు 439మంది విద్యార్థులు -ఎంఈవో సూరయ్యరెడ్డి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి మండలంలో ఈ ఏడాది 439మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్నట్లు ఎం ఈ వో సూరయ్యరెడ్డి తెలిపారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ నుండి 99మంది, ఏపిఆర్ గురుకుల బాలికలు 82మంది, ఆశ్రమ బాలికలు 15మంది, ఆశ్రమ బాలురు 43మంది, లాగరాయి జిల్లా పరిషత్ నుండి 21మంది, సింగంపల్లి ఆశ్రమబాలికలు 38, ఆమినాబాద్ నుండి 20మంది, జడ్డంగి ఆశ్రమబాలికలు 30మంది, బోర్నగూడెం ఆశ్రమబాలురు 61మంది, జడ్డంగి జిల్లాపరిషత్ నుండి 30మంది విద్యార్థులు, మండలంలో 4పరీక్షాకేంద్రాలలో వ్రాయనున్నట్లు ఎం ఈ వో సూరయ్య రెడ్డి తెలిపారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ నుండి 7గురు, జడ్డంగి పరిధిలో పాఠశాల నుండి 9మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు వ్రాయనున్నట్లు అయన తెలిపారు. 27 మంది ఇన్విజిలెటర్ లు విధులు నిర్వహిస్తారన్నారు. విద్యార్థులు అరగంట ముందుపరీక్షకేంద్రానికి హాజరుకావాలన్నారు. దూరపు ప్రాంత విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఉచిత బస్సు ప్రయాణం చేయడానికి ఆర్‌టిసి అనుమతించిందన్నారు.

## గురుకుల పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి ఏ పి గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలితగా పొట్టి శ్రీ రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యంమాట్లాడు తూ 1901లో మద్రాసులో జన్మించిన శ్రీ రాములు హరిజనోద్ధరణకు అలుపెరుగనిపోరాటం చేసి,ఆంధ్రరాష్ట్ర అవతరణకు1952అక్టోబర్ 2న దీక్ష ప్రారంభించిడిసెంబర్ 15న తన ఆశయ సాధనకోసం ప్రాణత్యాగం చేశారన్నారు. అలాంటి మహానుభావుని అందరుస్మరించు కుని అయన ఆశయాలు నెరవేర్చలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు వున్నారు.

## తెలుగుదేశంలో పలువురు చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని పెద్దాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం సామర్లకోట లో వైసీపీ నాయకులు ముత్యం రాజబాబు ఆధ్వర్యంలో పలువురు టీడీపీ లో చేరారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు అడబాల కుమార స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ముక్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్యం రాజబాబు తో పాటు ఆయన అనుచరులు పెద్ద ఎత్తున టీడీపీ లో చేరగా వారికి రాజప్ప పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.

## ఎన్నికల కోడ్ పక్కాగా అమలకు చర్యలు -ఎంపీడీవో శ్యాంసుందర్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రానున్న 24 గంటలు మరియు 48 గంటల్లో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయడానికి చర్యలు చేపట్టినట్లు సామర్లకోట ఎంపీడీవో ఎస్ డి శ్యాంసుందర్ తెలిపారు శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న అన్ని రాజకీయ నాయకుల ఫోటోలు పార్టీ నాయకులు ఫోటోలను తొలగింపు కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు . రాబోయే 48 గంటల్లో హెూర్డింగులు 72 గంటల్లో ప్రైవేట్ భవనాలపై హెూర్డింగ్ లు తొలగింపు చేపడతామన్నారు. ఎన్నికలు ఖర్చులు పక్కాగా లెక్కించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ నాయకులు కలవకూడదని సందర్భంగా తెలిపారు ప్రస్తుతం ఉన్న వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఎటువంటి ప్రచారాలు చేయరాదని అటువంటి చర్యలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ప్రార్ధన మందిరాలు బడుల్లో ఎటువంటి ప్రచారాలు నిర్వహించకూడదని తెలిపారు సామర్లకోట మండలంలో ఎన్నికల కోడ్ కచ్చితంగా అమలు చేయడానికి అధికారులు పనిచేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎవరైనా ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈవో పి ఆర్ డి కే హరికృష్ణ సత్యారెడ్డి పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం
17 మార్చి 2024


## శాఖా గ్రంధాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు తెలుపుతూ పొట్టి శ్రీరాములు గొప్పదనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, గ్రంధాలయ సిబ్బంది బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవికి అంజలి..!

### -మండలంలో పొట్టి శ్రీరాములు జయంతి



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** గోపాలపురం మండలంలో పొట్టి శ్రీరాములు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గోపాలపురంలో ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ.సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆత్మబలిదానం మరువలేనిదని చెప్పారు. ఆయన చేసిన త్యాగం యావత్ ఆంధ్రప్రదేశ్ మరచిపోకూడదని అన్నారు. జయంతి వర్ధంతుల సందర్భంగా ఆ మహనీయుడి త్యాగాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నాడు ఆయన త్యాగఫలితమే నేడు మన స్వేచ్ఛాజీవితానికి కారణమని తెలిపారు. వారి త్యాగానికి నివాళులర్పిస్తూ తెలుగువారిగా మన రాష్ట్ర గౌరవాన్ని పెంపొందించే పౌరులుగా, దేశభక్తులుగా విద్యార్థులు ఉండాలని సందేశం ఇచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు అమలాపురపు వెంకటేశులు, హిదయతుల్లా, సి ఆర్ పి కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

# ఇక సార్వత్రిక సమరం..!

- అభ్యర్థుల ప్రకటన.. ఎన్నికల షెడ్యూల్ వెల్లడి
- ఎన్నికలకు 56 రోజుల గడువు
- అటు వైకాపా, ఇటు తెదేపా ఇద్దరు అభ్యర్థులు ఒకే సామాజిక వర్గం-అభ్యర్థిని ప్రకటించని కాంగ్రెస్

**గోపాలపురం, మేజర్‌న్యూస్ :** గోపాలపురం నియోజకవర్గంలో ఎన్నికల సమరానికి అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఇక నుంచి నువ్వా నేనా అన్నట్లు తలపడనున్నారు. ప్రచార హోరు ముమ్మరం చేయనున్నారు. ఇప్పటి వరకు అటు అధికార వైకాపా, ఇటు ప్రతిపక్ష తెదేపా అభ్యర్థుల ప్రకటనలో కొంత గందరగోళం ఏర్పడగా దానికి ఒక స్పష్టత రావడం.. మరోవైపు కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కూడా చేయడంతో అభ్యర్థులు ప్రచార పర్వానికి తెరలేపడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రధాన పార్టీలైన వైకాపా, తెదేపా అభ్యర్థుల బెర్త్‌ల స్పష్టత వెలువడిన నేపథ్యంలో నియోజకవర్గంలో ఎన్నికల వేడి ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించకపోయినా ఆ పార్టీ పాత్ర నియోజకవర్గంలో పెద్దగా లేకపోవడంతో ఈ రెండు పార్టీల అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. కాంగ్రెస్‌తో పాటు, సీపీఐ, సీపీఎం, ఇతరులు ఎవరైనా పోటీలో నిలబడినా ఈ ఎన్నికల్లో అంతగా ప్రభావితం చేసే అవకాశం ఉండదు. దీంతో ప్రధానంగా వైసీపీ, తెదేపా దాని మిత్రపక్షాల మధ్యే పోటీ ఉండనుంది.

**-ఎవరి వ్యూహం వారిది...**ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఆయా మండలాల్లో నెలకొన్న అసంతృప్తులు, వర్గవిభేధాలను సరిచేసుకోవడంలో అభ్యర్థులు ముందడుగు వేస్తున్నారు. ప్రధాన పార్టీలైన వైసీపీ, తెదేపాల్లో వర్గపోరు, ప్రజాప్రతినిధులు అసమర్థత వల్ల రెండు పార్టీల్లోనూ శ్రేణులు అసంతృప్తితో ఉన్నారు. దీంతో వారిని బుజ్జగించే పనిలో నేతలు నిమగ్నమయ్యారు. వైసీపీలో కొన్ని గ్రామాల్లో నాయకుల పెత్తనం కార్యకర్తలను అసంతృప్తికి గురిచేస్తున్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దే పనిలో తానేటి వనిత ఉన్నారు. వాదాలకుంట గ్రామంలో సర్పంచి వర్గంతో ఎంపీపీ వర్గం సఖ్యత లేకపోవడంతో సర్పంచి వర్గం కొంత కాలం నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో శుక్రవారం తానేటి వనిత నేతలను కూర్చోబెట్టి ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చారు. మరోవైపు మద్దిపాటి వెంకటరాజు కూడా బుజ్జగింపుల పర్వం మొదలు పెట్టారు. దాదాపు రెండేళ్ల నుంచి అసంతృప్తిగా ఉన్న కార్యకర్తలను, నేతలను ఒక తాటిపై తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

**-ఇద్దరూ ఒకే సామాజిక వర్గం:** వైకాపా నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తానేటి వనిత, తెదేపా నుంచి పోటీ చేస్తున్న మద్దిపాటి వెంకటరాజు ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం. వనిత ఇప్పటికే 2 సార్లు ఎమ్మెల్యేగా 2శాఖల్లో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండగా మద్దిపాటికి ఆ అనుభవం లేదు. కానీ చంద్రబాబు దగ్గర పనిచేసిన వ్యక్తిగా అనుభవం ఉంది. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నతమైన ఉద్యోగం వదిలిపెట్టి తెదేపా కేంద్ర





కార్యాలయంలో గత కొన్నేళ్ల నుంచి పనిచేస్తున్నారు. ప్రజల నాడిని ప్రత్యక్షంగా చూసిన అనుభవం వనితకు ఉంటే..చంద్రబాబు, లోకేష్ వంటి వారి వద్ద పనిచేసిన అనుభవం మద్దిపాటికి ఉంది. ఈ నేపథ్యంలో క్షేత్రంలో ఎంత ప్రభావవంతంగా పనిచేస్తారనేది వారి చేతుల్లోనే ఉంది.

**-అప్పుడు..ఇప్పుడు దాదాపు ఒకే సమయం** ..గత సార్వత్రిక ఎన్నికలకు 2019 మార్చి 10వ తేదీన షెడ్యూలు విడుదల చేసి మే 11వ తేదీన పోలింగ్ నిర్వహించారు. మే 23వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ సారి 6 రోజుల ఆలస్యంగా షెడ్యూల్ ప్రకటించారు. మే 13వ తేదీన కౌంటింగ్ చేపట్టనున్నారు. గతంలో పోల్చుకుంటే షెడ్యూల్‌కి పోలింగ్ దాదాపు 56 రోజుల సమయం ఉంది. ఈ 56 రోజులను ఒక్క గంట కూడా సమయం వృథా కాకుండా ప్రచారంలోనే గడపాలని అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి పథకాలను రచిస్తున్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం వంటివి నిర్మూలించడానికి నిఘాను వ్యవస్థను పటిష్టం చేశామని కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో జాగ్రత్త పడుతున్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘననివాళి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటేశ్వరరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖదికారి కే .వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించారు. రోజురోజుకూ ఆరోగ్యం క్షీణిస్తూ ఉన్నా, శ్రీరాములులో మనోధైర్యం మాత్రం మరింత పెరుగుతుండేదనీ ఆ తర్వాత అతని ఆరోగ్యం క్రమంగా క్షీణించినా లెక్కచేయకుండా దీక్ష కొనసాగించారు అని అటువంటి పట్టుదల స్ఫూర్తిగా కలిగి ఉండాలన్నరు. సూపరింటెండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 15 శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకొన్నారని పొట్టి శ్రీరాములు, ప్రాణాలర్పించటంతో చివరికి 1952 డిసెంబర్ 19న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేస్తూ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటన చేసాడు. కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారనీ తెలియచేశారు.

## జిల్లాలోఎన్నికల ప్రవర్తనా నియమావళి




**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికల షెడ్యూల్-2024 ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో తక్షణం ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో అమలులోనికి రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరం నుంచి దృశ్య విజ్ఞాన మాధ్యమం ద్వారా కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, రాజమండ్రి పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి డా కే. మాధవీలత, ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ లు 2024 సార్వత్రిక ఎన్నికలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, సహయ రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల జిల్లా , డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కేంద్ర ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల సందర్భంగా ప్రవర్తన నియమావళిపై సూచనలు చెయ్యడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, సంబంధిత అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది వెంటనే వారికీ నిర్దేశించిన ఎన్నికల,అనుబంధ కార్యకలాపాలను చేపట్టాలన్నారు. విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చూపరాదన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఈరోజు నుంచే విధులను నిర్వర్తించడం ప్రారంభించాలన్నారు. ప్రతివాహనానికి జీపిఎస్ ఏర్పాటు చేసుకొవాలని, ఇందుకు సంబంధించి జిల్లా రవాణా అధికారిని సంప్రదించాలన్నారు. స్టాటిటిక్ సర్వైవల్ బృందాలు, బోర్డర్ టీమ్స్ .. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి విధులను నిర్వర్తించడం ప్రారంభించాలని స్పష్టం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్టు కు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్వర్తించాలని తెలిపారు. వ్యక్తిగతంగా రూ.50 వేలు మించి నగదు రూపంలో తీసుకుని వెళ్ళడానికి అనుమతి లేదని, ఇటువంటి ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తాలను తీసుకు వెళ్తే సీజ్ చెయ్యాలన్నారు. ప్రతి ఒక్క ఘటనను వీడియో రికార్డింగ్ చెయ్యడం, వాటితో పాటు వాయిస్ ఓవర్ కూడా రికార్డింగ్ చెయ్యడం చాలా అవసరం అన్నారు.

అధికార వాహనాల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహ రించాలన్నారు. మంత్రులు మరియు ఇతర రాజకీయ నాయకులు పాల్గొనే సమీక్షలు, సమావేశాల్లో ప్రభుత్వ అధికారులు సిబ్బంది వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా హజరు కారాదని, వారితో ఎట్టి పరిస్థితుల్లోనూ కలువ రాదని, కార్యాలయాల్లో మాత్రమే రాజకీయ పార్టీల ప్రతినిధులు వొచ్చి ఎన్నికల అధికారిక విధులు కింద మాత్రమే కలవవచ్చు అన్నారు. 24 గంటల్లో, 48 గంటల్లో, 72 గంటల్లో ఎన్నికల, అనుబంధ విధుల్లో ఉండే అధికారులు సిబ్బంది తీసుకోవలసిన తక్షణ చర్యలు పై ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. మార్గదర్శకాలు పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని, ఆచరణ లో చూపాలన్నారు.

### అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆర్డీఓ జె.సీతారామారావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, పెద్దాపురం తహశీల్దార్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, డిటి భానుకుమార్, సిబ్బంది నారాయణ, ప్రసాద్, దయానందరాజు, సత్తిబాబు, రమేష్‌కుమార్, పలువురు ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భారీ మెజారిటీ లక్ష్యంగా పనిచేస్తాం

### -గెలిచి నిలుస్తాం.. విజయం మాదే..

### -వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు




**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గంలో నాగులపల్లి ధనలక్ష్మిని, భారీమెజారిటీతో గెలిపించి తీరుతా మని,వై.సి .పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, స్పష్టంచేశారు.శనివారం పార్టీ కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలకృష్ణ,(బాలు)అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.రంపచోడవరం అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో హార్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. విజయం తథ్యమని,రికార్డు స్థాయి మెజారిటీ కోసం,కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ అత్యవసర సమావేశంలో నాయకులు మాచర్ల గంగయ్య, కాపారపు ఉమామహేశ్వరరావు,రేవు బాలయ్య, మోడెం నరేశ్, జానాది నాగేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

## అనపర్తి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థిపై ఉత్కంఠ

### -బరిలో నిలిచేదెవరు..?

### -గెలిచేది ఎవరు..?





**అనపర్తి, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడిగా పోటీ చేస్తున్న విషయం తెలిసినదే. ఉమ్మడి కూటమిలో ఏ పార్టీకి ఎన్ని టిక్కెట్లు ఇవ్వాలి అన్న అంశంపై క్లారిటీ వచ్చినప్పటికీ, ఎక్కడెక్కడ ఇవ్వాలి అన్న అంశంపై ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సమాచారం రాలేదు. అందులోనూ ప్రధానంగా మరో పులివెందులుగా పేరు ఉన్న అనపర్తి నియోజకవర్గంలో ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపికి చెందిన సోము వీర్రాజు బరిలోకి దిగుతున్నట్లుగా పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఈ నియోజకవర్గంలో ఆది నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే పోటీ పడడం చూస్తున్నాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి సత్తి సూర్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మధ్య పోటీయే రసవత్తరంగా ఉంటుందని, ఇరువురిలో ఎవరు గెలుపొందిన తక్కువ మెజార్టీతో గెలిచే అవకాశాలు ఉన్నాయని ప్రజలనుకుంటున్నారు. అలాకాకుండా అనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపికి చెందిన వ్యక్తి పోటీ చేస్తే ప్రత్యర్థి వైయస్ఆర్సీపీ అభ్యర్థి సత్తి సూర్యనారాయణ రెడ్డి లక్ష పైచిలుకు ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలోనే అత్యంత మెజార్టీతో గెలుపొందే అవకాశం కనిపిస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వారి సతీమణి మహాలక్ష్మి, తనయుడు మనోజ్ రెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఒకవేళ అనపర్తి అసెంబ్లీ టికెట్టు బిజెపి కేటాయిస్తే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతుంది. శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులందరూ కూడా అధైర్య పడవద్దని, నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అనపర్తి టిక్కెట్టు వస్తుందని మిగిలిన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అసలు అభ్యర్థిని మార్చే ఉద్దేశం లేకపోతే, ఏ విధమైన సమాచారం లేకపోతే నాయకులు, కార్యకర్తల్లో ఈ ఉత్కంఠ, ఈ సమావేశాలు ఎందుకు జరుగుతున్నాయో అర్థం కావటం లేదు. మనుగడలేని పార్టీకి టిక్కెట్ ఇస్తే విజయం కూడా మనుగడ లేకుండా పోతుందని అనుకుం టున్నారు. ఒకవేళ అనపర్తి అసెంబ్లీ టికెట్ బిజెపికే కేటాయిస్తే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సహకరిస్తారా.. లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా...అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. భవిష్యత్తు ఎవర్ని నిర్ణయిస్తుందో, ఎలా నిర్ణయిస్తుందో వేచి చూడాలి.

## నేషనల్ లోకాధాలత్ సత్వరమే కేసులు పరిష్కారం



**- మోటారు వాహనాల కేసులో అత్యధికంగా నష్టపరిహారంగా రూ.85 లక్షలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కక్ష్యలతో జీవించడం కంటే రాజీతో సంతోషంగా బతకాలని కాకినాడ మండల లీగల్ సర్వీస్ అధారిటీ చైర్మన్, 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.కమలాదేవి పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న నేషనల్ లోకాధాలత్‌లో భాగంగా కాకినాడ జిల్లా కోర్టుల సముదాయంలో నేషనల్ లోకాధాలత్ కాకినాడ మండల లీగల్ సర్వీస్ అధారిటీ చైర్మన్, 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి కమలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీస్ సమావేశం 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కమలాదేవి మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాలతో ఆస్తుల కోసం ఘర్షనలు పడుతూ ఏళ్ళ తరబడి కోర్టు చుట్టూ తిరగడం కన్నా రాజీతో మంచి వాతావరణంలో జీవించాలనే ఉద్ధేశ్యంతో లోకాధాలత్ పని చేస్తున్నాయన్నారు. పట్టిపుంటలకు పోయి కక్ష్యలతో ఉంటే కేసులు పెరుగుతాయి గానీ పరిష్కారం ఉండదన్నారు. ఇరుపార్టీల అంగీకారంతో రాజీ జరుగుతుంది గానీ బలవంతంగా చేయరని, ఎవరికి నష్టం వాటిల్లకుండా వారు కోరుకున్న విధంగా రాజీ జరుగుతుందన్నారు. అలాగే రాజీ చేసుకోవడానికి వీలైన క్రిమనల్, సివిల్ కేసులు, మోటారు వాహనాల యాక్సిడెంటు కేసులు పరిష్కరిస్తాయని తెలిపారు. ఇన్సురెన్సు కంపెనీలు కూడా కక్షిదారులకు నష్టపరిహారం ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు. సామర్లకోటలో యాక్సిడెంటులో మృతి చెందిన కానిస్టేబల్ కుటుంబానికి అత్యధిక మొత్తంలో రూ.85లక్షలు నష్టపరిహారం ఇన్సురెన్సు కంపెనీచే కోర్టు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి హరినారాయణ, పోక్సో కోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వరావు, న్యాయవాదులు, సిఐలు, కక్షిదారులు పాల్గొన్నారు.

## రిసెప్షన్లో సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జేసి



**రాజానగరం, మేజర్ న్యూస్** : 2024 సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న దృష్ట్యా స్థానిక నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కేంద్రం ఏర్పాట్లను వేగవంతం చేయడం జరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు.

**శనివారము ఉదయం ఆర్డీవో ఏ..** చైత్ర వర్షిణితో కలిసి నన్నయ్య యూనివర్సిటీ లో ఏర్పాటు చేస్తున్న వివిధ నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి తేజ్ భరత్ వివరాలు తెలియ చేస్తూ, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా కే. మాధవీలత ఆదేశాలు మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు.ఎన్నికల ఓటింగుపూర్తిఅయిన తదుపరి బ్యాలెట్ యూనిట్స్ నియోజక వర్గాలు నుంచీ నన్నయ్య యూనివర్సిటీ కి చేరుకుంటాయని తెలిపారు . అక్కడ ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కౌంటర్ లో వాటిని హ్యాండెడ్ ఓవర్ చేసుకుని స్ట్రాంగ్ రూమ్ లకి తరలించడం జరుగుతుందనీ అన్నారు. ప్రస్తుతం రిసెప్షన్ కౌంటర్ లకి చెందినా పనులు చురుగ్గా జరుగుతున్నాయని, వాటిని సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసేలా దిశా నిర్దేశం చేశామన్నారు.జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, నన్నయ్య యూనివర్సిటీ ప్రతినిథులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపిపి ఎస్సి గ్రూప్ -1 పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**– అభ్యర్థులు ఫోన్ నంబర్ 8977935609కి ఉదయం 7 నుంచీ సా.5 వరకు సంప్రదించవచ్చు – కలెక్టర్ మాధవీలత**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహార్ రెడ్డి విజయవాడ నుంచీ ఎపిపిఎస్సీ, ఎలక్షన్స్, పంచాయతీ రాజ్, రీ సర్వే, వైద్య ఆరోగ్య, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జాయింట్ కలక్టర్ ఎన్. తేజ్ భరత్, ఇతర అధికారులతో కలిసి కలక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాధవీలత ఆయా అంశాలపై మాట్లాడుతూ, ఏపి పి ఎస్సి గ్రూప్-1 పరీక్షలకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు పరీక్షా కేంద్రాలలో సీ సి టివి పర్యవేక్షణ లో పరీక్షల నిర్వహించడం కోసం ఏర్పాట్లు చేసినట్లు తెలియ చేశారు. పరీక్షల నిర్వహణ పరిశీలించే, తనిఖీలు నిర్వహించే స్క్వాడ్స్ అధికారుల వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షణ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎపిపి ఎస్సి గ్రూప్ -1 పరీక్షల కోసం హాజరయ్యే అభ్యర్థులు సౌకర్యార్ధం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందనీ కలెక్టర్ తెలిపారు. పరీక్షలకి హాజరయ్యే అభ్యర్థులు కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 8977935609కి ఉదయం 7 నుంచీ సా.5 వరకు సంప్రదించ వచ్చు అని తెలియ చేశారు. ఎమ్ సి సి మార్గదర్శకాలకి చెందిన సమగ్ర సమాచారం ఆయా జిల్లా ఎన్నికల అధికారులకి పంపడం జరిగిందనీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలియ చేశారు. ఎన్నికల కమిషన్ నియమావళి ఖచ్చితంగా సమయపాలన కార్యచరణ మేరకు పాటించి , అందుకు అనుగుణంగానే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆమేరకు చర్యలు తీసుకోనున్నట్లు కలక్టర్ మాధవీలత తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద 52 లక్షల పని దినాలకు గానూ సుమారు 48 లక్షలు పని దినాల లక్ష్యం సాధించడం జరిగిందనీ, పేర్కొన్నారు. 5514 మంది కుటుంబాలు 100 రోజుల పని దినాలు సాధించినట్లు, 81 నుంచీ 99 వరకు పనిదినాలు 14,918 కుటుంబాలకి కల్పించామన్నారు. మిగిలిన లక్ష్యాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రాధాన్యతా భవనాలకు చెంది 373 గ్రామ సచివాలయ లకి గాను 344 నిర్మాణం పూర్తి చేసినట్లు, 347 అర్భికలకి గాను 299 భవనాలు, 258 వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్స్ గానూ 214 భవనాలు పూర్తి చేశామని, మిగిలినవి పురోగతి లో ఉన్నట్లు తెలిపారు. జనన , మరణాలు నమోదు 100 శాతం చేసేలా నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందనీ మాధవీలత అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ , డి ఆర్వో జి. నరసింహులు, జిల్లా అధికారులు డి. బాల శంకర రావు, ఎమ్ డి అలిముల్ల, ఏ. ముఖ లింగం, సునీల్ కుమార్, డా కే. సనత్ కుమారీ, డా కె. వేంకటేశ్వర రావు, డా పి. ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘననివాళి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే మాధవీలత పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ మాధవీ లత డిఆర్ఓ జి. నరసింహులు జిల్లా అధికారులతో కలిసి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలు లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. మాధవీలత మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి పట్టుదలతో ఉద్యమించారన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని వివరించారు. జాతి అభివృద్ధిని కాంక్షిస్తూ భాష ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని అవిశ్రాంత ఉద్యమం చేశారన్నారు. తెలుగు ప్రజల మనోభావాలు కాపాడటానికే ఆయన నడిపిన ఉద్యమాలు చరిత్రలో నిలిచాయన్నారు. అలాంటి గొప్ప నాయకుల జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.